www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

# గుంతకల్ ఎస్ఐఆర్ సర్వే వల్ల లబోదిబో మంటున్న ఓటర్లు

**వీరభద్రస్వామి సీపీఐ**

**జిల్లా కార్యవర్గ సభ్యులు**




**గుంతకల్,జులై03.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి వార్డు, గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసుకొని ఓటర్ల లిస్టు ద్వారా పరిశీలన చేయడంలో పూర్తిగా అధికారులు విఫలమయ్యారు. ఎస్ ఐ ఆర్ కు 2002 సంవత్సర ఓటర్ల లిస్టును ఎందుకు జతపరచాలో ఓటర్లకు అర్థం కావడం లేదు,2019 ఆధారంగా ఓటర్ను సర్వే చేస్తే తగిన ఫలితాలు అందుతాయి.ఆ విధంగా కాకుండా 2002 సంవత్సర సర్వేను తీసుకుంటే చదువు లేని నిరక్షరాసులు మరి తెలియని వారు కూడా ఈ ఓటర్ లిస్టు ఉండదు. ఓటర్ లింకు కు పాన్ కార్డు, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఓటర్ కార్డ్ ఇలాంటివి ఓటర్ ని అడిగితే ఇవ్వగలరు.ప్రతి ఓటుకు ఆధార్ కార్డు లింక్ చేస్తే ఆ వ్యక్తికి భారతదేశ వ్యాప్తంగా ఎన్ని ఓట్లు ఉన్నాయో కూడా తెలిసిపోతుంది.మరి పై తెలిపిన వన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసినవే, వాటికి ఈరోజు విలువలు చెల్లాయి.గుంతకల్ నియోజకవర్గంలో 2,52,372 ఓట్లు ఉన్నాయి 27, 418 ఓట్లు నాట్ మ్యాచింగ్ అని , మరో ప్రక్క కళ్యాణదుర్గం నియోజకవర్గం లో 2,19 , 591 వేల ఓటు ఉంటే 81 వేల చిల్లర నాట్ మ్యాచింగ్ అని రావడం జరిగింది . ఓటును సరి చేసుకోవడానికి కాళ్లలో చెప్పులు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చాయి. (SIR) ఆధారంగా పోతే ముస్లిం, ఎస్సీ, ఎస్టీ, ప్రతిపక్ష పార్టీ క్యాడర్లో ఓట్లు గల్లంతు చేయడానికి ఏర్పాటు చేశారని ఓటర్లు భావిస్తున్నారు . గుంతకల్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రధాని కూడలిలో ఓటర్ నిబంధనలు పూర్తి వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీగా ఎన్నికల అధికారిని కోరుతున్నాం.డోర్ టు డోర్ కొందరు బిఎల్వో లు వెళ్లి ఓటర్ను పూర్తి వివరాలు సేకరిస్తే ఓటరుకు న్యాయం జరుగుతుందని సిపిఐ పార్టీగా మేము భావిస్తున్నాం. వాటిని ఎన్నికల అధికారులకు తెలియజేసే పద్ధతి గా ఉండాలి . కొందరు బిఎల్ఓ లు విధులు సక్రమంగా నిర్వహించడం లేదనేది ఓటర్లు అనుమానిస్తున్నారు.

# నిన్ను చంపేది ఒక్కటే పిచ్చి కుక్కని చంపేది కూడా ఒక్కటే

**మంత్రి నారా లోకేష్ ని ద**

**అందుకునే స్థాయిలో నువ్వు లేవు**

**ప్రకాష్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం**

**54 మందికి రూ.52 లక్షల**

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

**క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం**

**నిద్రలో కూడా ప్రకాష్ రెడ్డికి పరిటాల రవి**

**గుర్తుకొస్తున్నాడన్న సునీత**




**అనంతపురం,జులై03.అక్షర టైమ్స్:-** కారు బాంబు కేసులో 24 మందిని పొట్టన పెట్టుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి లాంటివారికి మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడే స్థాయి ఏమాత్రం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గానికి చెందిన 54 మంది లబ్ధిదారులకు 52 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పేదవారికి ఆరోగ్య విషయంలో ఏ కష్టం వచ్చినా... ఈ ప్రభుత్వం ఆదుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్య సమస్యలతో చికిత్సలు పొందిన వారికి ఆర్థికంగా సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేస్తున్నట్లు చెప్పారు. గడిచిన రెండేళ్లలో 11.55కోట్ల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేసినట్లు తెలిపారు. అలాగే మంత్రి నారా లోకేష్ ముందుచూపుతో కార్యకర్తలకు చేసిన ఇన్సూరెన్స్ వలన ఇప్పటివరకు ఎంతోమందికి సాయం అందిందన్నారు. అనుకోకుండా వారు చనిపోతే కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రూపాయల సాయం అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 2000 కోట్ల రూపాయల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. మనం చేస్తున్న పనుల గురించి ప్రతి ఒక్కరు చర్చించుకునేలా నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అంతకుముందు ఎమ్మెల్యే సునీత తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను ఓపికగా విన్నారు. కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించారు. మరికొన్నింటికి నిర్దేశిత సమయంలో పరిష్కారం అయ్యేలా చేస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ, విద్యుత్ సమస్యల పరిష్కారం విషయంలో అధికారులు ప్రత్యేకంగా చొరవ చూపాలని ఆదేశించారు. ప్రజలను పదేపదే కార్యాలయాలు చుట్టూ తిప్పించుకోవద్దని సూచించారు. ప్రకాష్ రెడ్డి నీ స్థాయి ఏంటో తెలుసుకో తనపై హత్యాయత్నం చేశారంటూ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఆయన్ని చంపేది ఒకటే రోడ్డు మీద పిచ్చి పట్టి తిరుగుతున్న కుక్కని చంపేది కూడా ఒక్కటేనంటూ మండిపడ్డారు. ప్రకాష్ రెడ్డి నడిరోడ్లో ఒంటరిగా ఉన్నా కూడా ఎవరూ పలకరించే పరిస్థితి కూడా ఉండదని... అలాంటప్పుడు ఆయన్ను చంపే అవసరం ఎవరికి ఉందని నిలదీశారు. వాహనాన్ని రాంగ్ రూట్లో తీసుకువచ్చి టిప్పర్ తగిలిందని ఒక కొత్త డ్రామాలాడుతున్నారన్నారు. ఆయన వాహనానికి ఏదైనా డామేజ్ జరిగి ఉంటే ఎందుకు దానికి సంబంధించిన ఫోటోలు బయట పెట్టడం లేదన్నారు. అనుకోకుండా అక్కడ రోడ్డు పనులు చేస్తున్న ఎస్.ఆర్ కన్స్ట్రక్షన్ కి సంబంధించిన టిప్పర్ రావడంతో అది కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తాను కలిసి చేయించామని ఒక కొత్త నాటకం ఆడుతున్నారని విమర్శలు చేశారు. పైగా నారా లోకేష్ గురించి ప్రకాష్ రెడ్డి మాట్లాడటం పట్ల ఎమ్మెల్యే సునీత తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ఆయన అహర్నిశలు కృషి చేస్తుంటే... ప్రకాష్ రెడ్డి ఇలాంటి వివాదాల్లోకి లాగుతున్నారన్నారు. నారా లోకేష్ ఊహించుకునే స్థాయి కూడా ప్రకాష్ రెడ్డికి లేదని స్పష్టం చేశారు. హత్యలు చేసే సంస్కృతి మీదని.. గతంలో కారు బాంబు పెట్టి 24 మందిని పొట్టన పెట్టుకున్న చరిత్ర మీదేనన్నారు. మీ స్వగ్రామానికి చెందిన మహేశ్వర్ రెడ్డి ఆత్మహత్యకు కూడా మీరే కారణమని సునీత అన్నారు. పైగా ఆ యువకుని ఇంట్లో మహిళల గురించి నీచంగా మాట్లాడటం.. ప్రకాష్ రెడ్డి నీచ స్థాయికి నిదర్శనం అన్నారు. మీ ఇంట్లో కూడా భార్య, పిల్లలు, కూతురు, కోడలు ఉంటారని కనీసం వారైనా ఏమైనా అనుకుంటారనే కనీస జ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారన్నారు. మహిళల గురించి ఇలా నీచంగా మాట్లాడే పద్ధతి ఇప్పటినుంచి అయినా మానుకోవాలన్నారు. మహిళల పసుపు కుంకుమ తుడిచే అలవాటు మీ కుటుంబానికి, మీ పార్టీ వారికే ఉందంటూ సునీత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పరిటాల రవి 100 మందిని చంపించాడంటూ పదేపదే ఆరోపణలు చేస్తున్నారని... అదే నిజమైతే గతంలో కాంగ్రెస్ పార్టీ, మీ గొడ్డలి పార్టీ ఉన్నప్పుడు ఎందుకు విచారణ చేపట్టి నిరూపించలేదని ప్రశ్నించారు. పరిటాల రవి చనిపోయి 21 ఏళ్లు గడిచినప్పటికీ కూడా నిద్రలో కూడా ప్రకాష్ రెడ్డికి ఆయన పేరు గుర్తుకొస్తోందన్నారు. పైగా తాను ఈ రెండేళ్లలో ఎవరినో చంపానంటూ ఆరోపణలు చేస్తున్నారని. దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కనీసం ప్రకాష్ రెడ్డి మాట్లాడే మాటలను పక్కనున్న వారైనా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి స్థాయి మరిచి మాట్లాడుతుంటే ఆ పార్టీ వారు ఎలా సహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా కనీస జ్ఞానం, సంస్కారంతో మాట్లాడటం నేర్చుకోవాలని ఎమ్మెల్యే సునీత హితవు పలికారు.

# విద్యార్థులకు నిత్యవసరాలు అందజేత



**అనంతపురం,జులై 03.అక్షర టైమ్స్:-** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో దయానంద గురుకులంలో విద్యార్థులకు నిత్యవసర వస్తువులను అందించారు. ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నిర్మలమురళి పుట్టినరోజుని పురస్కరించుకొని, హెచ్ ఎల్ సీ కాలనీలోని దయానంద గురుకులం (ఆవాసం)లో నివాసముంటున్న 40 మంది విద్యార్థులకు 30 రకాల వస్తువులతో పాటు టవల్సును అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ఇప్పుడు సహాయం పొందిన విద్యార్థులు భవిష్యత్తులో మరింత మంది పేదలకు సహాయం చేసే స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థి దశ నుంచే సేవా గుణం అలవర్చుకోవాలన్నారు. ముఖ్యంగా జన్మనిచ్చిన తల్లిదండ్రులను, చదువు నేర్పిన గురువులను గౌరవించాలన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పేదలకు చేసే సేవలోని తనకు ప్రశాంతత ఆనందం కలుగుతుందన్నారు. దేవుడి ఆశీస్సులతో పేదలకు సేవ చేయటానికి మరింత బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దయానంద, ఆవాసం సెక్రెటరీ జగదీష్, ఆవాసం సభ్యులు ఆర్. హిమకర్, నిర్వాహకులు ప్రభాకర్, పద్మావతి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ద

# ధర్మవరం పట్టణంలో ఆరోగ్యశాఖ మంత్రి రెండు రోజుల పర్యటన

**మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**



**ధర్మవరం,జూలై03.అక్షర టైమ్స్:-** ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం పట్టణంలో జూలై 4వ తేదీ, ఐదవ తేదీ పర్యటిస్తున్నట్లు మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ జూలై 4వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని, తదుపరి జులై ఐదవ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటలకు ధర్మవరం పట్టణం తేరు బజారు వద్ద ఉన్న ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న గురుపూజ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఉదయం 11 గంటలకు గుత్తి సేవాగడ్ నందు బాబా లకిష బంజారా అండ్ బాబా జయంతి, బంజారా ఏక్తా సంకల్పయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.కావున మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఆపద్బాంధవుల ఆదుకుంటున్న గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్,జూలై03.అక్షర టైమ్స్:-**ప్రతినిధి గుమ్మనూరు హరి గుంతకల్ పట్టణం నందు శ్రీలంక కొట్టాల నందు నివసిస్తున్న లక్ష్మీ నరసమ్మ భర్త మునిస్వామి కు యాక్సిడెంట్ జరిగింది, అప్పుడు ఎమ్మెల్యే జయరాం కి దృష్టికి తీసుకు వెళ్ళాము, అప్పుడు ఎమ్మెల్యే తన సహృదయంతో వారికి ప్రతి నెల 4000 రూపాయలు పెన్షన్ సొంత ఖర్చుతో ఇస్తున్నారు అందుకు ప్రత్యేక కృతజ్ఞతలు, తెలుపుతూ అలాగే మునిస్వామి నివసిస్తున్న ఇల్లు పడిపోయింది అప్పుడు మీడియా మిత్రులు సహకారంతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లితే అయన మంచి మనసుతో ముందుకు వచ్చి కొత్త ఇంటిని నిర్మించి నివాసం కల్పించరు, అలాగే మీకు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన నాకు తెలియజేయాలని చెప్పారు.ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి, మరియు గుంతకల్ ఇంచార్జ్ నారాయణస్వామి కి మహిళా సంఘం తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుచున్నాము.అదేవిధంగా మరి ముఖ్యంగా మీడియా మిత్రులకు, సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షురాలైన తోక భారతి,మల్లికా ఆర్ ప్రవీణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈనెల 5 సర్ పై స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్న


**బుక్కరాయసముద్రం ఎమ్మార్వో శ్రీధర్ మూర్తి**



**బుక్కరాయసముద్రం, జులై 03 .అక్షర టైమ్స్:-** బుక్కరాయసముద్రం ఓటర్లకు విజ్ఞప్తి ఈ నెల 5 వ తేదీ ఆదివారం నాడు పెద్దమ్మ తల్లి గుడి వద్ద గల గ్రామ సచివాలయం ముందు 'సర్' పై స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. బి ఎల్ వో లు ఇంటింటికి తిరిగి ఇచ్చిన ఓటరు ఫారములు తిరిగి వెనుకకు తీసుకొని డిజిటలలైజ్ చేయుటకుగాను 21 మంది బి ఎల్ ఓ లు ఒకేచోట అందుబాటులో ఉంటారు. ఈ క్యాంపు స్థానిక మండల కేంద్రం లోని, చుట్టుపక్కల కాలనీలలోని ఓటర్ల కొరకు ఏర్పాటు చేయబడినది. ఓటర్లు వచ్చేటప్పుడు వారి కలర్ ఫోటోతో పాటు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, 2003 ఓటర్ కార్డు లాంటి 12 రకాల ఆధారాలలో ఏదైనా ఒకటి తప్పక తీసుకొని రావలెను. ఎవరి కైనా రాయడం రాని వాళ్లకు కూడా బి ఎల్ ఓ లు సహాయం చేస్తారు. మీరు వచ్చేటపుడు మీ యొక్క కలర్ ఫోటో ,ఆధార్ కార్డు మరియు ఓటర్ కాపీ తీసుకొని రావలెను . ఈ అవకాశాన్ని వినియోగించుకోని మీ యొక్క ఫారములు తీసుకొని ఈ కేంద్రమునకు రావలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వై ఎస్ ఆర్ పార్టీ

**శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్**



**బుక్కరాయసముద్రం, జులై 03. అక్షర టైమ్స్:-** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ వజ్రం గంగరాజు కుటుంబంలో జరిగిన వివాహ మహోత్సవానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండి ఆనందకరమైన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ సాకే శైలజానాథ్ రాకతో వివాహ వేడుకకు మరింత శోభ చేకూరిందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ సాకే శైలజానాథ్ కి వజ్రం గంగరాజు మరియు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇంటి నిర్మాణానికి 2.39 లక్షలు

**హౌసింగ్ ఏఈ,డిఈ రామమూర్తి**



**బుక్కరాయసముద్రం, జులై 03. అక్షర టైమ్స్:-** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ ఇంటి నిర్మాణానికి సాయం ఒక్కో ఇంటికి రూ.2.39 లక్షలు బుక్కరాయసముద్రం మండలం గోవిందం పల్లి సచివాలయం లో భద్రంపల్లి బోయ కొట్టాల బిజెపి కాలనీ రాఘవేంద్ర కొట్టాల గ్రామాలు ఇటీవలి చర్య హౌసింగ్ అధికారులు శుక్రవారం గ్రామ సభలు నిర్వహించి అర్హుల ఎంపిక చేశారు వీరూ. 2.39 లక్షల విభజన ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 27 వేలు మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 12 వేలు బ్యాంకు ద్వారా డ్వాక్రా రుణంరూ. 80 వేలు పావలా వడ్డీతో హాజరైన వారుహౌసింగ్ ఎ ఈ మరియు డి ఈ రామ్మూర్తి వర్క్ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ ఇంజనీరింగ్ అసిస్టెంట్ హేమ పంచాయతీ సెక్రెటరీ లక్ష్మి పాల్గొన్నారు హౌసింగ్ ఈ డి రామమూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సాయం అందిస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ,విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





**బుక్కరాయ సముద్రం,జులై03.అక్షర టైమ్స్:-** ఐటీ,విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ని ఉండవల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఈ సందర్భంగా వారితో శింగనమల నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, సమస్యల గురించి ప్రస్తావించారు, ముఖ్యంగా వెస్ట్ నరసాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం గురించి వినతి పత్రం అందజేశారు. అలాగే, నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న బాలికల పాఠశాలలో వాష్ రూమ్స్ అభివృద్ధితో పాటు ఇతర పాఠశాలలో లోనెలకొన్న చిన్న చిన్న సమస్యల గురించి మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు . వీటితోపాటు ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి మంత్రి లోకేష్ కి వివరించారు.

# రేపే శ్రీగురుపూజోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: ఆర్ఎస్ఎస్.జోజోడే



**పామిడి,జూలై03.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన పామిడి పట్టణంలో మెయిన్ బజార్ లోని వాసవి కళ్యాణ మండపం నందు జూలై 5 ఆదివారం రోజున రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ఆధ్వర్యంలో శ్రీగురుపూజోత్సవ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ మండల నాయకులు జోజోడే కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్య సాయి విద్యాసంస్థల జిల్లాఅధినేత వి. భాస్కర శర్మ, పి. రామ్మోహనరెడ్డి పాల్గొను నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని భవదీయశాఖ పామిడి కార్యవాహ నేతృత్వంలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కావున ఈగురుపూజోత్సవానికి హిందువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పామిడి నూతన ఈవో శివమూర్తి పదవి బాధ్యతలు స్వీకరణ



**పామిడి,జూలై03.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన పామిడి మేజర్ పంచాయతీకి నూతనముగా ' గ్రేడ్ వన్'ఎగ్జిక్యూటివ్ అధికారి(ఇఓ)గా శివమూర్తి శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈయన గాండ్లపెంట పంచాయతీలో గ్రేట్ టు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ ఉండేవారు. పదోన్నతి పై పామిడి పంచాయతీకి గ్రేడ్ వన్ ఎగ్జిక్యూటివ్ అధికారిగా బదిలీపై వచ్చారు.కార్యాలయం సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామిడి మేజర్ పంచాయతీని శర్వతో ముఖాభివృద్ధిని సాధించడమే నా ధ్యేయమన్నారు.త్రాగునీటి సమస్య తలెత్తకుండా కృషి చేస్తానని, శుభ్రత పరిశుభ్రతపై రాజీ దోరణ ప్రసక్తే ఉండదని, పామిడి నాకు కొత్తేమి కాదని, 1983లో విద్యాభ్యాసం చేశానన్నారు.ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు వేగవంతముగా పరిష్కరించడమే నా యొక్క ముఖ్య కర్తవ్యం అన్నారు.

## కల్లూరు అగ్రహారంలో ఫించన్ నిధులపై ఆరోపణల వెల్లువ

**పామిడి/గార్లదిన్నె,జూలై03.అక్షర టైమ్స్:-** గార్లదిన్నె మండలంలోని కల్లూరు అగ్రహారంలో గత నెల వృద్ధాప్య ఫించన్ పంపిణీకి సంబంధించిన నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు అధికారులు ఫించన్ డబ్బులను సక్రమంగా లబ్ధిదారులకు అందజేయకుండా గుట్టుగా వినియోగించుకున్నారని, గ్రామంలో ప్రచారం వెల్లువ జోరుగా జరుగుతోంది.ఈ విషయం బయటకు రావడంతో గ్రామపెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించినట్టు స్థానికులు చెబుతున్నారు. అనంతరం సంబంధిత అధికారులు చెరో కొంత మొత్తాన్ని సమీకరించి లబ్ధిదారులకు అందజేసినట్లు విశ్వసనీయసమాచారం.అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు లేదా ఉన్నతాధికారుల నుంచి అధికారిక స్పందన వెలువడలేదు. ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్యకర్తను పరామర్శించిన నైరుతి రెడ్డి





**పామిడి,జూలై03.అక్షర టైమ్స్:-**పామిడి మండలంలోని గజరాంపల్లి గ్రామం యొక్క మాజీ ఫీల్డ్ అసిస్టెంట్, వైసిపి కార్యకర్త మంజు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా అదుపుతప్పి కిందపడి గాయాలపాలైన విషయం తెలుసుకుని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి కూతురైన నైరుతిరెడ్డి శుక్రవారం బాధితు మంజు స్వగృహమునకు వెళ్లి పరామర్శించారు. ఆమెతో పాటు వైసిపి జిల్లా కార్యదర్శి పెమ్మక.చెన్నకేశవరెడ్డి, పామిడి పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వరరెడ్డి, మాజీ సర్పంచులు దేవేంద్రయాదవ్.చంద్రశేఖరరెడ్డి, మరియు ఖాసీం తుల్లా, మీసాల రామచంద్ర, పుంజా.నాగేష్, రమేష్, బూర్గులశివ,దేవనాథ్,అచ్చన్న, తదితర వైఎస్ఆర్సిపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పామిడి టిసి.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి విద్యార్థుల ఎంపిక





**పామిడి,జూలై03.అక్షర టైమ్స్:-** స్థానిక పామిడి పట్టణంలోని టిసి.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎన్సిసి యూనిట్ లో 51 మంది విద్యార్థులను ఎన్సిసికి ఎంపిక చేయడం జరిగిందని ఆపాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకుమార్, ఎన్సిసి యూనిట్ అధికారి రామాంజనేయులు తెలియజేశారు. 6 ఆంధ్ర బెటాలియన్ అనంతపురం నుండి నాయబ్,సుబేదార్ తేజ్,బహదూర్ సుబ్బా, హవల్దార్ పంకజ్ వారు పాల్గొని వారి నేతృత్వంలో 2026-28 సంవత్సరానికిగాను బాలికలు 23, బాలురు 28, మొత్తం 51 మందిని ఎంపిక చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామకుమార్, ఎన్సిసి యూనిట్ అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ ఎన్సిసి వల్ల విద్యార్థులలో క్రమశిక్షణ, నిబంధనలు,ధైర్యం, సాహసం చేకూరడంతో పాటు శారీరక దారుఢ్యం, జ్ఞానోదయం, దేశభక్తి,పటుత్వం, జ్ఞాపకశక్తి, రక్తప్రసరణ,మేధాశక్తి, సంపూర్ణ ఆరోగ్యం లాంటివి అభివృద్ధి చెందుతాయని, చదువుతోపాటు ఉద్యోగఅవకాశాలు కూడా సులభతరంగా ఉంటుదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సువర్చల ఆంజనేయస్వామి తృతీయ వార్షికోత్సవాలు





**తాడిపత్రి,జూలై 03.అక్షర టైమ్స్:-** పట్టణంలోని సువర్చల ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన తృతీయ వార్షికోత్సవాలు ఘనంగా ముగిశాయి. మంగళవారం రోజున ఆలయ పురోహితులు రామ్నాథ్ ఆధ్వర్యంలో గణపతి పూజ, లక్ష్మీ పూజ, కలశ పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం కుంకుమార్చన, ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. గురువారం రోజు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం నాడు జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆలయ నిర్వహకుడు ఈశ్వరయ్య పురోహితులు రామ్నాథ్ను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తృతీయ వార్షికోత్సవాలను విజయవంతంగా ముగించారు.

# శింగనమలలో బిఎల్ ఏ (సర్ )అవగాహన సదస్సు

**తెలుగుదేశం పార్టీ శింగనమల మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు ఆధ్వర్యంలో మండల స్థాయి బిఎల్ఏ (సర్ )అవగాహన కార్యక్రమం**





**శింగనమల,జూలై03.అక్షర టైమ్స్:-** శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు నియోజకవర్గ సర్ పరిశీలకులు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బి ల్ ఓ లు), క్లస్టర్ ఇన్చార్జ్లు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియ, ఓటరు జాబితా సవరణలు, విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇన్చార్జ్లు బండి పరశురాం, ఆదినారాయణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుత్తా ఆదినారాయణ, ఉల్లికల రంగారెడ్డి, మాసుల చంద్రమోహన్, కొయ్యగూర పెద్దన్న, మదిరేపల్లి రమణ, బండమీదపల్లి చంద్రారాయుడు, చెన్నయ్య, మాజీ సర్పంచ్ రాజు, కాటమయ్య, మాజీ ఎంపిటిసి వెంకటరాముడు, ఆదిమూర్తి,నిరంజన్ రెడ్డి సాదిక్ వలి, లక్ష్మీనారాయణ, ఎల్లప్ప కుమార్, మండాది కృష్ణమూర్తి, చాకలి వరదరాజులు, వీరాంజనేయులు, రాచేపల్లి సుధాకర్, మరియు బీఎల్ఏలు, యూనిట్ ఇన్చార్జ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూరిభాయి పాఠశాలలో దాత ముస్తాప్పకు ఘన సన్మానం





**అమడగూరు,జూలై03.అక్షర టైమ్స్:-** మండల పరిధిలోని కస్తూరిబాయి పాఠశాలలో గోరంట్ల మండలానికి చెందిన దాత జి.ముస్తాప్పా కియా కంపెనీలో హై ప్రొఫైల్ జాబ్ చేస్తూ సమాజ సేవా కార్యక్రమాల నిర్వహణలో భాగంగా తన వంతుగా అమడగూరు మండలం గుండువారిపల్లి గ్రామ కస్తూర్బాయ్ బాలికల పాఠశాలకి కంప్యూటర్,బ్యాటరీ తదితర సామాగ్రి,అలాగే జాక్ కంపెనీ 6 మిషనరీలు కియా కంపెనీ ఉద్యోగి దాత జి.ముస్తప్ప శుక్రవారం అందచేశారు.అదేవిధంగా శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం వృద్ధాశ్రమం వంట పాత్రలు,గ్రైండర్ అందజేశారని తెలిపారు. ఈసందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి,అమడగూరు మండల విలేకరి గంగాద్రి, ఆర్ఎంపీ డాక్టర్ లక్ష్మీనారాయణ,కస్తూర్బాయ్ పాఠశాల సిబ్బందితో కలిసి దాత ముస్తాప్పకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.దాత జి.ముస్తప్ప భవిష్యత్తులో మానవత దృక్పథంతో సేవలు చేయాలని పలువురు కోరారు.

## పూరి గుడిసె దగ్ధం





**అమడగూరు,జులై03.అక్షర టైమ్స్:-** మండలం కొట్టి వారిపల్లి గ్రామపంచాయతీ సానే వారిపల్లెలో నివాసముంటున్న, ఒలిపి ఈశ్వరమ్మ, భర్త నారాయణప్ప, నివాసం ఉంటున్నటువంటి పూరి,గుడిశా, ఒక కోట్టము ఉన్నాయి నిరుపేదల అయినటువంటి వారు ఈ గుడిసెలో, కాపురం ఉంటున్నారు ఈ గుడిసిలోని కాపురం ఉంటున్నారు వంట వార్పు అక్కడే చేసుకుని తినేవారు అయితే,2-7-2026, తేదీన రాత్రి సుమారు, 12, గంటల సమయంలో, ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు అందువలన మా రెండు ఇల్లు కాలిపోయినాయి మా ఇంటిలో లోనీ వస్తువులు ఒక టీవీ, ఒక ఫ్యాను, తిండి గింజలు బియ్యము, రాగులు వివిధ సామాగ్రి కావలసిన అన్ని వస్తువులతో పాటు గ్యాస్ బుక్, ఆధార్ కార్డ్,రేషన్ కార్డు, భూమి పట్టా పాస్ బుక్, భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు బ్యాంకు పుస్తకాలు వివిధ సామాగ్రి తో పాటు నా మనవరాలు అయినటువంటి,ఒలిపి, మంజుల టెన్త్ క్లాస్ సర్టిఫికెట్, టి,సి, మిగతా వస్తువులన్నీ ఖాళీ బూడిద అయినాయి తమ మీద దయవుంచి మండల పరిషత్ అధికారులు పంచాయతీ అధికారులు రెవిన్యూ, అధికారులు దయచేసి ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు దయవుంచి మాకు తగిన సహాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు

## ఎస్ఐఆర్ ప్రక్రియకు మరో నెల గడువు పొడిగించాలి

**తహసీల్దార్కు సీపీఎం, సీఐటీయూ,ఆవాజ్ నాయకుల వినతి**




**ముదిగుబ్బ,జులై03.అక్షర టైమ్స్:-** దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ (ా×=) ప్రక్రియకు మరో నెల రోజుల గడువు పొడిగించాలని సీపీఎం, సీఐటీయూ, ఆవాజ్ నాయకులు ముదిగుబ్బ తహసీల్దార్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముదిగుబ్బ మండలంలో ఇప్పటి వరకు ఎస్ఐఆర్ ప్రక్రియ 40 శాతం కూడా పూర్తికాలేదన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అధికారులు తగిన అవగాహన కల్పించకపోవడంతో చాలామంది ఓటర్లు ప్రక్రియపై స్పష్టత లేక అధికారులకు సహకరించడం లేదని పేర్కొన్నారు. అలాగే 2002 నాటి ఓటరు గుర్తింపు కార్డును తప్పనిసరిగా కోరుతున్నారని, వలస వెళ్లిన కూలీలు, పేదలు, కార్మికులు సకాలంలో అందుబాటులో లేకపోవడం వల్ల ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేయడం కష్టంగా మారిందని తెలిపారు. ఈ నెల 15తో గడువు ముగియనున్న నేపథ్యంలో ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మరో నెల రోజుల పాటు గడువు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తహసీల్దార్కు వినతి అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, సీఐటీయూ మండల కార్యదర్శి బాబ్జాన్, ఆవాజ్ నాయకులు మహబూబ్ బాషా, రహీం, నౌషాద్, అల్లాబక్ష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## చిరుత సంచారంతో తనకల్లు మండలం చుట్టుపక్కల గ్రామాల అప్రమతంగా ఉండాలని అటవిశాఖ అధికారులు హెచ్చరిక



**నల్లచెరువు,జూలై03.అక్షర టైమ్స్:-** తనకల్లు మండలం బొంతలపల్లి సమీపంలో క్వారీ దగ్గర శుక్రవారం చిరుత పులి సంచరించినట్టు పశువుల కాపర్లు తెలియజేశారు దీంతో పూలకుంటపల్లి రాగినేపల్లి కూరవాండ్లపల్లి పరిసరా గ్రామాల అప్రమత్తంగా ఉండాలని అటవిశాఖ అధికారులు సూచించారు ముఖ్యంగా పశువుల కాపర్లు జాగ్రత్తగా ఉండాలని అటవీ శాఖ అధికారులు సూచించారు చుట్టుపక్కల గ్రామాల్లో చిరుత పులి కనిపిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు

# సర్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అర్హుల ఓటు హక్కును కాపాడాలి: సోమిశెట్టి వెంకటేశ్వరు





**ముదిగుబ్బలో సర్ కార్యక్రమంపై సమీక్ష**

**బీఎల్ఏలు, పార్టీ నాయకులతో సమావేశం**

**జూలై 15లోపు ప్రక్రియ పూర్తి చేయాలని సూచన**

**ముదిగుబ్బ,జూలై03.అక్షర టైమ్స్:-** రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించాలని కుడా చైర్మన్, ధర్మవరం నియోజకవర్గ సర్ అబ్జర్వర్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ముదిగుబ్బ మండలంలో పర్యటించిన ఆయన సర్ కార్యక్రమం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ముదిగుబ్బలో బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), తెలుగుదేశం పార్టీ నాయకులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముదిగుబ్బ తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ తుమ్మల మనోహర్ పాల్గొని మండలంలో సర్ కార్యక్రమం పురోగతి, బీఎల్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇప్పటివరకు జరిగిన నమోదు, సవరణల వివరాలను సోమిశెట్టి వెంకటేశ్వర్లుకు వివరించారు. ఈ సందర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన హక్కు అని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ప్రతి బీఎల్ఏ, పార్టీ నాయకుడు బాధ్యతగా పనిచేయాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు. జూలై 15 వరకు మాత్రమే గడువు ఉన్నందున బీఎల్వోలు, బీఎల్ఏలు పరస్పర సమన్వయంతో పని చేసి ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాలు, వార్డుల వారీగా ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణ, అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు జాబితాలో ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ తుమ్మల మనోహర్ మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ఇంటింటికీ వెళ్లి వివరాలను పరిశీలిస్తూ సవరణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు పార్టీ శ్రేణులంతా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేసి ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణకు కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో టౌన్ బీఎల్ఏలు, గ్రామాల బీఎల్ఏలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేనేత లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

## ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం




**సోమందేపల్లి,జూలై03.అక్షర టైమ్స్:–** రాష్ట్ర కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను ఈ ఏడాది ఆగస్టు నాటికి అమలు చేయని పక్షంలో తమ ఆందోళన కార్యక్రమాలను తీవ్రతరం చేస్తామని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటి కౌన్సిల్ సభ్యులు శీలా నారాయణస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం సోమందేపల్లి లో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సోమందేపల్లి మండల సమితి సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈనెల 28న తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గం, మరియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పలు తీర్మానాలను చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న అమలు చేయకుండా జాప్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. గత ఏడాది ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకం ద్వారా సంవత్సరానికి రూ 25,000/- వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చి పది మాసాలు గడుస్తున్నా హామీ అమలుకు నోచుకోలేదు అన్నారు. 2017 నుంచి రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించవలసిన రూ 203 కోట్ల బకాయిలు చెల్లింపులు జాప్యం చేస్తున్నడంతో ఆయా సహకార సంఘాలు కార్మికులకు ఉపాధి కల్పించ లేని దుస్థితి లో కొట్టుమిట్టాడుతుండడంతో ఉపాధి కరువై కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతూ అర్ధ ఆకలితో బతుకు సాగిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు, సహకార సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి కార్మికుల జీవన ఉపాధిని మెరుగుపరచాలని, చేనేత సహకార సంఘాలను పరిరక్షించాలని ప్రభుత్వానికి చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ( రాష్ట్రంలోనే 16 చేనేత సంఘాలు కలిసి) ఆధ్వర్యంలో వినతి పత్రాల రూపంలోను, పలు ఆందోళన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం చేనేతల పట్ల చిన్న చూపు చూస్తుందని శీలా నారాయణస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. ఈఏడాది ఆగస్టు నాటికి సహకార సంఘాలకు చెల్లించవలసిన బకాయిలను చెల్లించడంతో పాటు నేతన్న భరోసా పథకం ద్వారా ప్రతి ఒక్క చేనేత కార్మికునికి రూ. 25,000/-వేలు అందించాలని, 50 సంవత్సరాల వయస్సు నిండిన చేనేత కార్మికులు అందరికీ చేనేత పింఛన్లు మంజూరు చేయాలని, ప్రతి చేనేత కార్మికునికి 3 సెంట్ల స్థలం ఇచ్చి అందులో వర్క్ షెడ్ తో కూడిన ఇల్లు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని,చేనేత వస్త్రాలపై కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని రద్దు చేయాలని,సహకార సంఘాలకు పాలకవర్గ ఎన్నికలు నిర్వహించి, చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుంటే ఆగస్టు తర్వాత పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర కమిటీ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేనేతల సమస్యలను పరిష్కరించి నేతన్నల కష్టాలను తీర్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం మండల సమితి సభ్యులు దాసరి సుధాకర్,మామిళ్ళ శ్రీనివాసులు, మణు తూరి ఈశ్వర్, కురబ శ్రీనివాసులు, దేవాంగం వెంకటేశ్, ఈడిగ నాగరాజు, శంకర పురుషోత్తం, ఈడిగ నాగరాజు, మరియు ఈరనాల రమేష్పాల్గొనడం జరిగింది.

# ఊహించని విధంగా పడిపోతున్న బంగారం, వెండి ధరలు వారం రోజుల్లోనే భారీ తగ్గుదల!




మీరు ఆభరణాలు కొనాలని లేదా వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, ఈ తగ్గుదలను ఒక మంచి అవకాశంగా భావించవచ్చు. అయితే, అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ధరల్లో ఎప్పుడు ఏ మార్పు వస్తుందో చెప్పలేమని, అందుకే మార్కెట్‌ను నిశితంగా గమనిస్తూ నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..

గత కొన్నాళ్లుగా సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న పసిడి, వెండి ధరలు ఒక్కసారిగా దిగివచ్చాయి. ఆకాశమే హద్దుగా పెరుగుతూ వచ్చిన ధరలు అనూహ్యంగా తగ్గడంతో కొనుగోలుదారులు, ముఖ్యంగా మహిళలు ఊపిరి పీల్చుకుంటున్నారు. గత వారం రోజుల్లో మార్కెట్‌లో చోటుచేసుకున్న ఈ భారీ మార్పుల వివరాలు ఇప్పుడు చూద్దాం.

### వెండి ధరలో భారీ క్షీణత:

వెండి ధరలో వచ్చిన మార్పు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ గణాంకాల ప్రకారం: కేవలం ఐదు రోజుల క్రితం (ఏప్రిల్ 20న) కిలో వెండి ధర రూ. 2,54,000 మార్కును దాటింది. అయితే, తాజాగా ఈ ధర ఏకంగా రూ. 2,44,321 కి పడిపోయింది. అంటే వారం తిరగకముందే కిలో వెండిపై సుమారు రూ. 9,679 మేర ధర తగ్గింది.

### బంగారం ధర ఎంత తగ్గింది?

వెండి బాటలోనే బంగారం కూడా పయనిస్తోంది. పెళ్లిళ్ల సీజన్ నడుస్తున్న వేళ ఈ తగ్గుదల కొనుగోలుదారులకు కొంత ఊరటనిస్తోంది. ఏప్రిల్ 20న 10 గ్రాముల బంగారం ధర రూ. 1,54,000 వద్ద ఉండగా.. ప్రస్తుతం అది రూ. 1,52,700 కి చేరుకుంది. అంటే తులం బంగారంపై సుమారు రూ. 1,300 వరకు ధర తగ్గింది.

### ధరలు తగ్గడానికి కారణాలేంటి?

మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణాలు ఇవే: డాలర్ బలం: అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ బలం పెరగడం వల్ల విలువైన లోహాల ధరలపై ప్రభావం పడింది. ధరలు గరిష్ట స్థాయికి చేరడంతో పెట్టుబడిదారులు లాభాలను స్వీకరించడం (రావశ్రీశ్రీఅఅస్త్ర) ప్రారంభించారు. అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు కొంత మేర సద్దుమణగడం కూడా ధరలు తగ్గడానికి ఒక కారణం.

### కొనుగోలుకు ఇది సరైన సమయమేనా?

మీరు ఆభరణాలు కొనాలని లేదా వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, ఈ తగ్గుదలను ఒక మంచి అవకాశంగా భావించవచ్చు. అయితే, అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ధరల్లో ఎప్పుడు ఏ మార్పు వస్తుందో చెప్పలేమని, అందుకే మార్కెట్‌ను నిశితంగా గమనిస్తూ నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# రూ.17 వేల ఎయిర్ కూలర్ కేవలం రూ.9,289కే ఈ ఆఫర్ మిస్ కావద్దు!

ఎండల తీవ్రత కారణంగా తెలుగు రాష్ట్రాల్లో వేడి తీవ్రత పెరిగిపోతోంది. ఏపీ, తెలంగాణ, హైదరాబాద్‌లో ఎక్కువ ఎండలే ఉంటాయి. ఉష్ణోగ్రతలు అత్యధికం అవుతాయి. మనకు పెద్ద కూలర్లు అవసరం అవుతాయి. అందువల్ల ఈ కూలర్ బెటర్. దీనికి ఉన్న ఫ్యాన్‌కి 4 అల్యూమినియం బ్లేడ్లు ఉన్నాయి. అవి ఒక్కోటీ 17 అంగుళాల సైజ్ ఉన్నాయి.. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, ఏపీలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. ఇలాంటి సమయంలో ఇంట్లో ఏసీ లేకపోయినా, శక్తివంతమైన కూలర్ ఉంటే హాయిగా నిద్రపోవచ్చు. ప్రస్తుతం నాావాా× ఏస్త్రబఅఎవతీ అనే డెసెర్ట్ కూలర్‌పై భారీ డిస్కౌంట్ లభిస్తోంది.

### ముఖ్యమైన ఫీచర్లు ఇవే:

భారీ వాటర్ ట్యాంక్: ఇందులో 100 లీటర్ల ట్యాంక్ ఉంది. అంటే ఒక్కసారి నీరు నింపితే రాత్రంతా హాయిగా నిద్రపోవచ్చు. మధ్యలో నీరు పోయాల్సిన పని ఉండదు.

పవర్‌ఫుల్ ఫ్యాన్: దీనికి 17 అంగుళాల సైజున్న 4 అల్యూమినియం బ్లేడ్లు ఉన్నాయి. ఇవి గాలిని దాదాపు 15 అడుగుల దూరం వరకు విసురుతాయి.

హనీకోంబ్ ప్యాడ్స్: 3 వైపులా హనీకోంబ్ ప్యాడ్స్ ఇవ్వడం వల్ల దుర్వాసన రాదు. గాలి చల్లగా వస్తుంది. వీటిని క్లీన్ చేయడం కూడా సులభం.

ఆటో స్వింగ్: గాలి గదిలోని అన్ని మూలలకు సమానంగా అందేలా ఇందులో ఆటో స్వింగ్ ఫీచర్ ఉంది.

హెవీ డ్యూటీ మోటార్: ఇందులో 32ఎఎ హెవీ డ్యూటీ మోటార్ వాడారు. ఇది ఎక్కువ గంటలు పనిచేసినా వేడెక్కదు. కరెంటు బిల్లు కూడా తక్కువగా వస్తుందని కంపెనీ చెబుతోంది.

ఇది కూడా చదవండి: ఐమీఖతీ: డీమార్ట్‌లో ధరలు అంత తక్కువగా ఎందుకుంటాయి..? సామాన్యుడి షాపింగ్ అడ్డా వెనుక అసలు సీక్రెట్స్ ఇవే!

ధర, ఆఫర్ వివరాలు:

ఈ కూలర్ అసలు ధర రూ. 16,990 కాగా, అమెజాన్‌లో 45% డిస్కౌంట్ తర్వాత కేవలం రూ. 9,289 కే లభిస్తోంది.

EMI ఆప్షన్: మీరు ఒకేసారి డబ్బులు కట్టలేకపోతే, నెలవారీ ఈఎంఐ పద్ధతిలో కేవలం రూ.327 నుండి ప్రారంభమయ్యే ప్లాన్లను ఎంచుకోవచ్చు.దీనికి ఒక సంవత్సరం వారంటీ ఉంది.

ఈ కూలర్‌కు అమెజాన్‌లో 4.1/5 రేటింగ్ ఉంది. కొన్నవారు పెట్టిన రివ్యూల ప్రకారం.. "డబ్బుకు తగిన విలువ (ఋశ్రీబవ టశీతీ వీశీఅవఎ)" అని చాలా మంది సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే,



ఆన్‌లైన్‌లో కొనేటప్పుడు మీ ప్రాంతంలో సర్వీస్ సెంటర్ ఉందో లేదో ఒకసారి చెక్ చేసుకోవడం మంచిది.

సాధారణంగా 70 లీటర్ల కూలర్లే మార్కెట్లో రూ.10 వేలకు పైగా ధర ఉంటున్నాయి. అలాంటిది 100 లీటర్ల భారీ కూలర్ రూ. 9,289 కే రావడం విశేషం. ఎండల నుండి ఉపశమనం కోసం ఒక మంచి కూలర్ కొనాలనుకునే వారికి ఇది బెస్ట్ డీల్ అని చెప్పవచ్చు.

# విద్యార్థులకు చిక్కీలు అందకపోవడం దారుణం

**నిర్లక్ష్య టెండర్‌ను వెంటనే రద్దు చేయాలి**

**పిఎస్యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర**

**ఏఐఎస్యు జిల్లా అధ్యక్షులు కనుమ దామోదర్**




**ధర్మవరం,జులై03.అక్షర టైమ్స్:–** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చిక్కీలు సకాలంలో అందజేయాలని పి ఎస్ యు, ఎ ఐ ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి పక్కాట్లు పట్టుకొని నిరసన తెలపడం జరిగింది. అనంతరం విద్యార్థి సంఘం నాయకులు మంజుల నరేంద్ర, కనుము దామోదర మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై రోజు నుంచి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం కింద అందించాల్సిన చిక్కీలు ఇప్పటికీ సరఫరా కాకపోవడం విద్యార్థులలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది అని తెలిపారు. చిక్కీల సరఫరా బాధ్యత చేపట్టిన చండీఘర్ సీడ్స్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్య వైఖరి ఖండించారు. ధర్మవరం పట్టణంలోని విద్యార్థులతో పాటు జిల్లా వ్యాప్తంగా 1,20,000 వేల మంది విద్యార్థులు పౌష్టికాహారానికి దూరమవుతున్నారు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ఈ సంస్థపై వెంటనే చర్యలు తీసుకుని, సంబంధిత టెండర్‌ను రద్దు చేయాలి. విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించే బాధ్యతగల సంస్థలకు టెండర్ అప్పగించాలి అని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకుని బాధ్యుల పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్ చేశారు.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసిన టిడిపి నాయకుడు సంధ రాఘవ



**ధర్మవరం,జులై03.అక్షర టైమ్స్:–** ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని రామగిరి జూనియర్ కాలేజ్ చదువుతున్న పేద విద్యార్థులకు, తల్లిదండ్రులు లేని విద్యార్థులకు మొత్తం ఎనిమిది మంది పేద విద్యార్థులకు పట్టణ టిడిపి నాయకుడు సంధ రాఘవ తనవంతుగా రూ. 21,256/ రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను సంధారాఘవ ఉదార స్వభావం ను చాటుకున్నారు. అనంతరం విద్యార్థులు సంధ రాఘవా కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 20 ఏళ్ల అప్పు 10 ఏళ్లలోనే క్లోజ్.. రూ.30 లక్షలు ఆదా చేసే అద్భుతమైన ట్రిక్..!



మీరు బ్యాంకు నుంచి గానీ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల నుంచి గానీ హోమ్‌లోన్ తీసుకుని ఏళ్ల తరబడి ఈఎంఐలు కడుతూ ఇబ్బందులు పడుతున్నారా..? మీ హోమ్ లోన్‌ను 20 ఏళ్ల అప్పు కేవలం10 ఏళ్లలోనే క్లోజ్ చేసే మార్గాలు ఉన్నాయి. అంతేకాదు.. ఏకంగా రూ.30 లక్షలు ఆదా చేసే అద్భుతమైన ట్రిక్స్ గురించి తెలుసుకుందాం.. అనేది ప్రతి ఒక్కరి జీవిత కల. కానీ, ఆ కల కోసం తీసుకునే హోమ్ లోన్ సుమారు 20 నుండి 25 ఏళ్ల పాటు మనల్ని రుణగ్రస్తులుగా మారుస్తుంది. మనం తీసుకున్న అసలు మొత్తం కంటే వడ్డీ రూపంలోనే బ్యాంకుకు రెండింతలు చెల్లించాల్సి వస్తుంది. అయితే, సరైన ఆర్థిక ప్రణాళికతో ఈ వడ్డీ భారాన్ని భారీగా తగ్గించుకోవచ్చు.

### వడ్డీ మాయాజాలం: ఫ్రంట్-లోడింగ్ అంటే ఏమిటి?

హోమ్ లోన్ తీసుకున్న మొదటి 5 నుండి 7 సంవత్సరాలు అత్యంత కీలకమైనవి. దీనిని 'ఫ్రంట్-లోడింగ్' అంటారు. అంటే, మీరు కట్టే ప్రతి ఈఎంఐ లో ఎక్కువ భాగం వడ్డీకే పోతుంది, అసలు మాత్రం చాలా తక్కువగా తగ్గుతుంది. ఉదాహరణకు మీరు రూ.50,000 ఈఎంఐ కడుతుంటే అందులో దాదాపు రూ.40,000 వడ్డీకే వెళ్తుంది. దీనివల్ల లోన్ కాలపరిమితి ముగిసేసరికి మీరు తీసుకున్న అప్పు కంటే చాలా ఎక్కువ మొత్తాన్ని బ్యాంకుకు సమర్పించుకుంటారు. మీ లోన్ కాలాన్ని సగానికి తగ్గించడానికి ఉన్న అత్యంత ప్రభావవంతమైన మార్గం వార్షిక టాప్-అప్. ప్రతి ఏటా మీ జీతం పెరిగినప్పుడు, మీ ఈఎంఐ మొత్తాన్ని కూడా 5% నుండి 10% పెంచుకుంటూ పోవాలి.

**ఉదాహరణకు:** మీరు 9% వడ్డీతో రూ.50 లక్షల లోన్‌ను 20 ఏళ్ల కాలపరిమితికి తీసుకుంటే మీరు చెల్లించాల్సిన మొత్తం వడ్డీ సుమారు రూ.58 లక్షలు అవుతుంది.

సింపుల్ ట్రిక్: అదే ఈఎంఐని ప్రతి సంవత్సరం కేవలం 10% పెంచుకుంటూ వెళ్తే, అదే లోన్‌ను కేవలం 10 సంవత్సరాల్లోనే పూర్తి చేయవచ్చు. దీనివల్ల మీకు సుమారు రూ.30 లక్షల వడ్డీ ఆదా అవుతుంది.

### మొదటి 5 ఏళ్లలోనే అదనపు చెల్లింపులు

లోన్ తీసుకున్న తొలి ఐదేళ్లలో చేసే అదనపు చెల్లింపులు (ూతీవ-జూఖఎఎవత్ం) అసలు మొత్తాన్ని వేగంగా తగ్గిస్తాయి. అసలు తగ్గితే, దానిపై పడే వడ్డీ కూడా గణనీయంగా తగ్గుతుంది. సంవత్సరానికి కనీసం ఒక అదనపు ఈఎంఐని చెల్లించడం వల్ల కూడా మీ లోన్ భారం త్వరగా తగ్గుతుంది. ఇలా ఆదా చేసిన లక్షలాది రూపాయలను మీ పిల్లల చదువులకో లేదా మీ రిటైర్మెంట్ కోసమో ఉపయోగించుకోవచ్చు. 20 ఏళ్ల పాటు అప్పుల ఊబిలో ఉండటం కంటే, ప్రారంభంలో కొంచెం అదనంగా కష్టపడి ఈఎంఐని పెంచుకోవడం ద్వారా త్వరగా ఆర్థిక స్వేచ్ఛను పొందవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

# డీమార్ట్‌లో ధరలు అంత తక్కువగా ఎందుకుంటాయి..? సామాన్యుడి షాపింగ్ అడ్డా వెనుక అసలు సీక్రెట్స్ ఇవే!




ఇతర కంపెనీల ఉత్పత్తులను తన షెల్ఫ్‌లో ఉంచడానికి డీమార్ట్ 'స్లాట్ ఫీజు' తీసుకుంటుంది. అలాగే సప్లయర్లకు త్వరగా పేమెంట్స్ చేస్తుంది. దీనివల్ల సప్లయర్లు డీమార్ట్‌కు మరిన్ని డిస్కౌంట్లు ఇస్తుంటారు. అందుకే సామాన్యులకు కావాల్సిన నిత్యవసరాల నుండి గృహోపకరణాల వరకు.. మధ్యతరగతి కుటుంబాలకు 'సూపర్ మార్కెట్' అనగానే ముందుగా గుర్తొచ్చే పేరు డీమార్ట్ (ఐమీఖతీ). ఒకప్పుడు కిరాణా దుకాణాలు లేదా హోల్‌సేల్ మార్కెట్లకు వెళ్లే సామాన్యులను సైతం తనవైపు తిప్పుకున్న ఈ సంస్థ, ఇతర బ్రాండ్ల కంటే తక్కువ ధరకు వస్తువులను ఎలా అందించగలుగుతోంది? దీని వెనుక ఉన్న వ్యూహాలేంటో ఇప్పుడు చూద్దాం.

1. సొంత బ్రాండ్ ఉత్పత్తుల మాయాజాలం

డీమార్ట్ సక్సెస్‌లో ప్రధాన పాత్ర పోషించేది వారి మార్కెట్లో దొరికే ప్రముఖ బ్రాండ్లతో పాటు డీమార్ట్ తన సొంత బ్రాండ్ పేరుతో పప్పులు, బియ్యం, నూనెలు, స్నాక్స్ మరియు క్లీనింగ్ లిక్విడ్స్‌ను విక్రయిస్తుంది. ఇతర బ్రాండ్లు అడ్వర్టైజ్‌మెంట్ల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తాయి. కానీ డీమార్ట్ తన వస్తువులకు ఎలాంటి ప్రచారం చేయదు. ఈ మిగిలిన ఖర్చును వినియోగదారులకు డిస్కౌంట్ రూపంలో (సుమారు 20% నుండి 40% వరకు) అందిస్తుంది.

2. 'ప్రీమియం' బ్రాండ్ పేరుతో దుస్తులు

కేవలం కిరాణా మాత్రమే కాదు, దుస్తుల విభాగంలో కూడా డీమార్ట్ "ప్రీమియం" అనే బ్రాండ్ పేరిట సొంత కలెక్షన్లను ఉంచుతుంది. ఇవి నాణ్యతలో బాగుండటమే కాకుండా, ఇతర బ్రాండెడ్